తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం 16 ఆగష్టు 2025

పేజీలు : 8


## తెలంగాణ ప్రభుత్వం .. అభివృద్ధి పథంలో

# దూసుకెళ్తున్నాం..


**గాంధీజీ సారథ్యంలో స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది**

**నెహ్రూ సారథ్యంలో పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికాం**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు**





వార్తా మెయిన్ పేజీలో

## కలెక్టర్ చేతుల మీదిగా 10 వేల ప్రోత్సాహాన్ని అందుకున్న విద్యార్థి

**నాగిరెడ్డిపేట,ఆగస్ట్ 15 జనం సాక్షి...**
మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన కాటేపల్లి భరత్ అనే ఇంటర్మీడియట్ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినందుకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ పదివేల రూపాయల చెక్కును ప్రశాంత పత్రాన్ని అందజేస్తారు. ఇంతకు విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినంది స్తున్నారు. ఇలాంటి మరెన్నో విజయాలు సాధించే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అభినందించారు.




## కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ లో "కొత్త" కళ..!

**స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వెయ్యి మందికి పైగా హాజరు**

**అందర్నీ కలుపుకుపోతూ తన మార్క్ చూపిస్తున్న నూతన అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్**



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీలో "కొత్త"కళ సంతరించుకుంది. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు అన్వర్


మిగతా 10లో

# ప్రగతిలో దేశభక్తి జాతర

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాయికల్, ఆగస్టు 15 (జనం సాక్షి):** స్వేచ్ఛాసమరయోధుల త్యాగస్మృతులు నిండిన ఆగస్టు 15ను పురస్కరించుకుని ప్రగతి విద్యాసంస్థలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ బాలె శేఖర్ ఆవిష్కరించగా, విద్యార్థులు జాతీయ గీతం ఆలపించి దేశభక్తి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, దేశభక్తి పాటలకు నృత్యాలు చేస్తూ,స్వాతంత్ర్య సమర వీరుల వేషధారణలతో ఆకట్టుకు న్నారు .ముఖ్యంగా ప్రత్యేక ఆకర్షణగా భరతమాత విగ్రహాన్ని పాఠశాల యాజమాన్యం సృజనాత్మకంగా తయారు చేయడం అందరి ప్రశంసలు అందుకుంది. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "మన స్వాతంత్ర్యం అనేకమంది వీరుల త్యాగఫలితం. ఈ త్యాగాల విలువను గుర్తుంచుకుంటూ, విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, సేవాభావంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,చిలువేరి వినాయక్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోర్టు కాంప్లెక్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మెట్ పల్లి ఆగస్టు 15,(జనం సాక్షి)** మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో త్యాగనీయుల కృషి ఫలితంగా ఈనాడు మనం స్వాతంత్ర్య ఫలాల్ని అనుభవిస్తున్నామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటిల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతుల్ని అందజేశారు. ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రామదాసు, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, ఈసి కార్యవర్గ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బహుమతి అందుకున్న విద్యార్థినిలు



**రాయికల్ ఆగస్టు 15 ( జనం సాక్షి):** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 2024-25 సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినిలకుపాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బొమ్మకంటి రవికుమార్ వారి తండ్రి జ్ఞాపకార్థం బోమ్మకంటి శంకరయ్య మెరిట్ స్కాలర్షిప్ ను ప్రతి సంవత్సరం ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు అందజేస్తారు ఈ సంవత్సరం గాను ఎర్ర వేణి అశ్విత, అట్కాపురం మధు హాసిని లకు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయ బృందం ఫాక్స్ చైర్మన్ రాజలింగం, మాజీ సర్పంచులు అత్తినేని గంగారెడ్డి, గంగాధరి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, మాజీ మండల కో ఆప్షన్ మోఖిద్, మోర వెంకటేష్, ఎంబారీ సురేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఒడితల ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలు



**వీణవంక ఆగస్టు 15 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు 37వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్వర్యంలో వీణవంక మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి. పండ్లు స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు.వారికి ఆయురారోగ్యాల తో చల్లగా ఉండాలని వారన్నారు. హుజురాబాద్ నియోజవర్గ ప్రజలకు మరిన్ని రెట్టింపు సేవలు చేయాలని కోరారు.వారికి రాష్ట్రంలో ప్రజలకు సేవ చేయడానికి మరిన్ని పదవులు చేపట్టాలని అన్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రణవ్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి,ఎండి సాహెబ్ హుస్సేన్,మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతి రెడ్డి,పంజాల సతీష్ గౌడ్, గంగాడి రాజిరెడ్డి,నల్ల కొండల్ రెడ్డి, ఇల్లంతకుంట దేవాలయ ధర్మకర్త జూనుతుల మధుకర్ రెడ్డి,పర్లపల్లి రమేష్,ఉపేందర్ రెడ్డి,ఎండి రజాక్,మోటం శ్రీనివాస్,సిద్ధపల్లి మహి పాల్ రెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,ఏలే మధుసూదన్,చాడ రాజేందర్ రెడ్డి,మేక వీరయ్య,కర్ర తిరుపతి రెడ్డి, పోతరవేణి సతీష్ కుమార్ ,కుర్మిళ తిరుపతి,అందె కుమార్,ఓరెమ్ శ్రీనివాస్,మెడగొని బుచ్చయ్య గౌడ్, గట్టయ్య,తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు - 15(జనం సాక్షి).** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. బి లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ. జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# బాల నృత్య కళాకారిణికి దుబాయి వారధి సంఘం ఆర్థిక సత్కారం



**రాయికల్ ఆగస్టు15 (జనం సాక్షి ):** రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన బాల నృత్య కళాకారిణి బొమ్మకంటి అంజనశ్రీ నీ గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం (యు.ఏ.ఈ) సభ్యులు,గ్రామ నాయకుల సమక్షంలో ఘనంగా ఆర్థిక సత్కారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని, వికలాంగురాలైనప్పటికి అంజన శ్రీ ఆత్మస్థైర్యం కోల్పోకుండా గ్రామ,మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామ ఖ్యాతిని చాటుతున్న అంజన శ్రీ అందరికి ఆదర్శం అన్నారు. విద్యార్థులు, బాలికలు అంజన శ్రీ లాగా తాను ఎంచుకున్న కళలో రాణించి తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా కళాకారిణి అంజన దుబాయ్ వారధి సంఘం సభ్యులు,నాయకులు కలిసి అంజన శ్రీ నీ ఘనంగా శాలువాతో సత్కరించి రూ.10 వేలతో పాటు,జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేం దర్ హేమలత,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్,మాజీ సర్పంచ్లు వాసరి రవి,దశ మందం వెంకటేశ్వర్లు,బెజ్జంకి మోహన్,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరు నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం,మై విలేజ్ షో యు ట్యూబ్ ఫేం అంజిమామ, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, కిరణ్ ,ప్రతాప్,రమ,జ్యోతి,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,గ్రామ నాయకులు రాములు, తిరుపతి,వెంకటేష్,గ్రామీణ వైద్యు లు బొమ్మకంటి అనిల్,యువజన సంఘాల సభ్యులు తదితరురులు పాల్గొన్నారు.

# ఎందరో అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం

## టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్



**మెట్ పల్లి, ఆగస్టు 15(జనం సాక్షి)**ఎందరో అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం అని టీయూ డబ్ల్యూజే(ఐజేయు) ప్రెస్ క్లబ్ మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహ్మద్ అజీమ్ లు అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా టి యు డబ్ల్యు జే (ఐజేయూ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసినారు అనంతరం అధ్యక్షులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఆంగ్లేయులతో పోరాటం చేసి ఎందరో మహానుభావులు వారి ప్రాణాలు సైతం త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రాన్ని సంపాదించినారు వారందరి ప్రాణ త్యాగ ఫలితమే ఈరోజు మనం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకోవడానికి మనం స్వతంత్రులుగా జీవించడానికి కారణం అని అన్నారు. గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ సలహా దారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుండ్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, మహమ్మద్ అఫ్రోజ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు బొల్లం రాజు, చిట్యాల శశికుమార్,ఆదిల్ పాషా, రమణ పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేసిన అధికారులు నాయకులు



**ముస్తాబాద్ ఆగస్టు 15( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ, అధికారులు వివిధ పార్టీ నాయకులు, ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల విన్యాసాలు, పలువుని ఆకర్షించినాయి, జాతీయ జెండాను ఎగురవేసి ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో కులాలు ఎన్నో మతాలు, ఎన్నో భాషలు ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతదేశానికి స్వతంత్రం సంధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్ సురేష్ ,మండల అభివృద్ధి అధికారి లచ్చులు, ఎస్సై గణేష్, ఎంఈఓ రాజిరెడ్డి, నీటిపారుదల శాఖ డివిజన్ అధికారి రవీంద్ర కుమార్, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, పోతుగల్ సహకార సంఘం చైర్మన్ లు తన్నీరు బాపూరావు, అన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్రావు, బిజెపి నాయకులు సౌల క్రాంతి కుమార్, ప్రెస్ క్లబ్ విలేకరు బైరి బాలరాజు, తడక లక్ష్మీనారాయణ, చుంచు బాబు, గున్నాల పరశురాములు, రామ గౌడ్, కొల్లూరు శంకర్ రుద్రోజి, శ్రీనివాస్, కూర సంతోష్ పాల్గొన్నారు

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి) :** భారతదేశం చాలా విశిష్టమైనదని ఎన్నో చరిత్రలకు నిలయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వేడుకగా నిర్వహించిన టువంటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భరతమాత, మహాత్మా గాంధీ , అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన దేశ నాయకులు మనకు అందించినటువంటి స్వాతంత్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వారు తెలిపారు. ముఖ్యంగా మన దేశం నేటి పోటీ ప్రపంచంలో అగ్రదేశాలకు దీటుగా అభివృద్ధి సాధిస్తున్నదని ముఖ్యంగా దేశానికి వెన్నెముకగా వ్యవహరిస్తున్నటువంటి సైనిక రంగంలో భారత్ పైచేయి సాధిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని విద్యార్థులకు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుల నుండి మనం నేర్చుకున్నటువంటి విషయాలను తూ.చ. తప్పకుండా అమలుపరిచి అభివృద్ధి వైపు పయనించాలని సూచించారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కష్టపడుతూ లక్ష్యాలను సాధించి సమాజంలో అత్యుత్తమ జీవితాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలు, ఎక్స్ ప్లోరికా లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్స్ వివిధ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులచే నిర్వహించబడిన మార్చ్ ఫాస్ట్ చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, రమణ, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవిత, శర్మిష్ఠ, శ్రీకర్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అచ్చయ్యపల్లి జిపి కార్యదర్శి వెంకట్రాములుకు అభినందన పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 15 జనం సాక్షి...** తెలంగాణ రాష్ట్ర బహుశా మొట్టమొదటిసారిగా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిన మండలంలోని ఆచ్చయపల్లి జిపి కార్యదర్శి వెంకట్ రాములుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గౌరవించి అభినందన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామ కార్యదర్శులు పాత్ర అమోఘమని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూరుకాలేదని వందలాది నిరుపేదల కుటుంబాలు ఇల్లు లేక తీవ్రంగా ఇబ్బంది పడ్డారని విమర్శించారు. తాను పదవిలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలోనే 3500 ఇండ్లను ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరు చేయించానని లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు కూడా జమకావడం జరిగిందని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు హౌసింగ్ కార్పొరేషన్ ఎండిలను కలిసి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను ఎల్లారెడ్డి నియో జకవర్గానికి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 8 మండలాలలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామ కార్యదర్శులను గౌరవించి అభినందన పత్రాలు అందజేయడం తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమం తొలిసారి. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకట్రా ంరెడ్డి,మండల ఎంపీడీవో ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,తా ండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, రామచంద్రారెడ్డి, బాల్రెడ్డి, కృష్ణారెడ్డి,భాస్కర్ రెడ్డి,మునిగేపల్లి సంగయ్య, దివిటీ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం



**గంభీరావుపేట ఆగస్టు 15 (జనం సాక్షి):**మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 79స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి జెండా ఎగరవే శారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు,

# క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 15 (జనం సాక్షి) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకుని జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాల యంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, టీజీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తండ్రి జయంతి సందర్భంగా తనయుడి అన్నదానం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు దివంగత వంగ రామేశ్వర్‌రెడ్డి మృతిచెందగా ఆయన జ్ఞాపకార్థం తన తండ్రి 80వ జయంతి సందర్భంగా తనయుడు వంగ గిరిధర్‌రెడ్డి శుక్రవారం అనాథ ఆశ్రమంలో అనాథం చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో వృద్దులందరిని గిరిధర్‌రెడ్డి పలుకరించి వారి బాగోగులు తెలుసుకొని అన్నదానం చేశారు. గిరిధర్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ప్రతి జయంతి సందర్భంగా అనాథ ఆశ్రమాలలో వృద్దులకు అన్నదానం నిర్వహిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, నేవూరి సురేందర్‌రెడ్డి, సత్తిరెడ్డి, నూకల శ్రీనివాస్, బోగ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయికల్ ఆగస్టు 15( జనం సాక్షి):**రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా కన్నుల పండుగగా నిర్వహించారు.. ఇటిక్యాల గ్రామ పంచాయతీలో కార్యదర్శి రాజేష్, గౌడ సంఘంలో అధ్యక్షులు మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్, గుడేటి రెడ్డి సంఘంలో అధ్యక్షులు గడ్డం అంజిరెడ్డి, వసుంధర, వెలుగు సాయి గ్రామైక్య మహిళా సంఘాలలో అధ్యక్షురాలు రైసా, చందా రాధ లు, పద్మశాలి సేవా సంఘంలో అధ్యక్షులు భోగరాజు, తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ కుమార్, జెడ్పిహెచ్ఎస్, యుపిఎస్ స్కూళ్లలో ప్రధానోపాధ్యాయులు మరియు అంబేద్కర్ సంఘాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, యువకులు, మహిళల సంఘాల సభ్యులు, కుల సంఘాల సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



**కథలాపూర్, ఆగస్టు 15 (జనం సాక్షి )**కథలాపూర్ మండలం భూషన్ రావు పేట్(పాక్స్) సహకార సంఘం భవనం ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక జెండా ఆవిష్కరణ చేసి జెండ వందనం చేసిన భూషన్ రావు పేట్ పాక్స్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ మిట్ట పెల్లి లక్ష్మి గంగారెడ్డి,గుండారపు గంగాధర్, ఆకుల నర్సయ్య, రాగుట్ల లక్ష్మి, లోక రాజ రెడ్డి,అంబటి రవి,లోక శేషిందర్ రెడ్డి, మార్గం శ్రీను, పంచిత శంకర్, తిపిరెడ్డి శ్రీకాంత్, క్యాతం అనంత రెడ్డి,చైర్మన్, పాక్స్ డైరెక్టర్లు మరియు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు, పాక్స్ సీఈఓ అరుణ్,పాక్స్ సిబ్బంది రవి,సంజీవ్, విజయ్, భానుచంధర్,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండా ఆవిష్కరణ



**కథలాపూర్,ఆగస్టు 15 (జనం సాక్షి )**కథలాపూర్ మండల లోని ప్రభుత్వ కార్యాలయాలు మరియు పాఠశాలలోని 79వ స్వాతంత్ర దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు వేషాదన్నతో పాటు వారి యొక్క జీవిత చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభుత్వ రంగ సంస్థ పలు అధికారులు రాజకీయ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుజాత జెండాను ఎగరవేశారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో సత్తయ్య, ఎంఈఓ కార్యాలయంలో జి. కృష్ణహరి, సిఐ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాహుల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి కార్యాలయంలో చీటి లక్ష్మణ్‌రావు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సారియా అంజుం, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సొసైటి కార్యాలయంలో సంఘ అధ్యక్షులు రామగిరి సుధీర్‌రావు, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, కాంగ్రెస్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఈవో ప్రవీణ్, మండల గౌడ సంక్షేమ సంఘంలో సంఘ అధ్యక్షుడు గంట కార్తీక్ గౌడ్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, జ్యోతిబాపూలే బిసి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్, మండల ప్రెస్ క్లబ్‌లో సీనియర్ సిటిజన్, అనాథ వృద్దురాలు చంద్రవ్వతో ప్రెస్‌క్లబ్ సభ్యులు జెండాను ఎగరవేయించారు.

## విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మాహ్మద్ లతీఫ్ జాతీయ జెండాను ఎగరవేశారు. పాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి ప్రధాన రహదారి ద్వారా గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సూక్తులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు డప్పు చప్పుల్లతో పరేడ్ నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను సిరిసిల్ల – కామారెడ్డి ప్రధాన రహదారిపై నిర్వహించగా అందరిని అలరించాయి. అలాగే విద్యార్థులు వివిధ రాష్ట్రాల వేశాధరణలో ఆలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులతో పాటు క్రీడాల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందు ఉండడం ఆనందకంమన్నారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులు అత్యధికంగా 10జిపిఏ సాధించి విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్, డైరెక్టర్‌లు నయిమా, అశ్రాఫ్, పిఈటిలు భరత్, రాకేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 15 జనం సాక్షి...**79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయం వద్ద అన్ని గ్రామ పంచాయతీలలో,సొసైటీ కేంద్రాల వద్ద మరియు వివిధ పార్టీ నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తాండూర్ సొసైటీ కేంద్రం వద్ద సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,మాల్తుమ్మెద సొసైటీ కేంద్రం వద్ద చైర్మన్ దుండిగల్ నర్సింలు,ఎంపీడీవో,ఎమ్మార్వో కార్యాలయాల వద్ద ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఎమ్మార్వో శ్రీనివాస్,స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై భార్గవ్ గౌడ్,ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం రామ నారాయణ గౌడ్,మోడల్ స్కూల్,కస్తూర్బా పాఠశాలల వద్ద ప్రిన్సిపల్స్ రామ్మోహన్,గీత,వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో సాయి కిరణ్ మరియు అన్ని జిపిలలో పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డి,ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,శ్రీనివాస్,గుర్రాల సిద్దయ్య,జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలితమే స్వతంత్ర దినోత్సవం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కమ్మర్పల్లి15ఆగస్టు(జనంసాక్షి)**మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని ప్రతి పౌరుడు దేశ భక్తి కలిగి ఉండాలని అన్నారు. మహనీయుల ఆశయాలకు ఆలోచనలతో నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉదయాన్నే జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు.కార్యక్రమంలో తాహసిల్దార్ జి. ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న జూనియర్ అసిస్టెంట్

**రాయికల్ ఆగస్టు 15(జనం సాక్షి ):**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిలాగడ్డ ఆవరణలో జరిపిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎస్. సుష్మ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రాయికల్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.



# ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 15 (జనంసాక్షి) :** ఆగస్టు 15 అనగానే గుర్తొచ్చేవి హక్కుల సాధన, స్వయం పరిపాలన, ప్రజాస్వామ్యం, దానియొక్క ఫలితమే తెలంగాణ రాష్ట్రం సాదన అని మనకు తెలిసిన విషయమే ప్రజాస్వామ్యం అంటే ప్రజలచేత, ప్రజల కొరకు పరిపాలన కొరకు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే దేశ స్వతంత్రమని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో, కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సెక్యూరిటీ సిబ్బంది, విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మన దేశం స్వాతంత్రం సిద్దించిన తరువాత భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన అమూల్యమైన రాజ్యాంగ స్పూర్తితో అన్నీ వర్గాల వారిని కలుపుకొని, అన్నీ రంగాలలో అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నేతృత్వంలో ఘనమైన రికార్డులను సాధిస్తూ దేశంలోని ఇతర పబ్లిక్ సెక్టార్ కంపనీలకు ధీటుగా మన సింగరేణి సంస్థ పని చేస్తుందని, పరిసర ప్రభావిత గ్రామాల మహిళలు, యువత అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఇదే స్పూర్తితో పని చేస్తూ మన ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని ఆకాంక్షించారు. ఆనంతరం ఆర్జీ-2 ఏరియాలో ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించి పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను తిలకించారు. ఈ సంధర్భంగా ఉత్తమంగా పని చేసిన సెక్యూరిటీ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అంధించారు. అలాగే సేవా భవన్‌లో ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజావెంకటయ్య జాతీయ పతాక ఆవిష్కరణ చేసి సేవా సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, అఫిషియేటింగ్ ఎస్ఓటుజిఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం వర్క్ షాప్ వెంకటరాంరెడ్డి, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం (ఐఇడి) మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, డిజిఎం సింటార్స్ విజయ్ కుమార్, మేనేజర్లు భారత్ కుమార్, రవికిరణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ సంక్షేమాదధికారులు ఏఐటియుసి యునియాన్ నాయకులు అన్నారావు, సేవా సమితి మహిళలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కాలనీలో స్వాతంత్ర్య వేడుకలు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 15 (జనంసాక్షి) :** స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బలాంకూస్ ముఖ్య అతిధిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంతోపాటు మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలన్నారు. వారిని స్పూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ- 2 వైస్ ప్రెసిడెంట్ శనిగరపు పోచయ్య, ఏఐటియుసి నాయకులు కందుకూరి రాజరత్నం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు బొచ్చు శంకర్, శ్రీనివాస్, నరసయ్య, నరసమ్మ ప్రమీల, లక్ష్మి, పూలమ్మ శ్రీమాన్, ప్రణీత్‌తదితరులు పాల్గొన్నారు.ఆర్జీ-3 ఓసీపీ-1లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....సింగరేణి ఆర్జీ-3 ఓసి-1 గనిలో యాజమాన్యం, వివిధ యూనియన్ నాయకులు ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. ఐఎన్టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ జెండా ఎగురవేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు స్వాతంత్రం కోసం పోరాడిన యోధులను గుర్తు చేసుకుంటూ సింగరేణిలో కార్మికుల హక్కుల కోసం ఉద్యోగులందరూ ఒక్కటిగా ఉంటూ, తమ విధి నిర్వహణలో రక్షణతో పని చేస్తూ తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఉదయ్, సాంబయ్య, రవికుమార్, రామచంద్రరావు, చంద్రశేఖర్, వినయ్, బుగ్గజి, తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో.... 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పద్మశాలి సేవా సంఘం భవనం వద్ద పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సేవా సంఘం పట్టణ అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి జెండా ఆవిష్కరించారు. వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ నేటి మన ఈ స్వాతంత్ర సంబరం... ఎందరో త్యాగ వీరుల త్యాగఫలం అని అమరవీరుల త్యాగపలాన్ని అనుభవిస్తూ వారి ఆత్మకు శాంతి అర్పించే నివాళి దినం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాంబారి రాజేష్, కుర్మా శ్రీనివాస్, గుండేటి ప్రభాకర్,దుబ్బ కుమారస్వామి, మంతు బిక్షపతితదితరులు పాల్గొన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో ....... 8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భగా బీజేపీ నాయకులు కాలనీలోని అల్లూరు, మురళీ చౌక్‌లోని జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారత ఆర్మీ సైనికులు చొప్పరి సంతోష్,పెండ్యాల భాస్కర్,ధన్ రాజ్ పిళ్లైలను కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. .ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో జరుగగా సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల కుమార్ గౌడ్,బాదే క్రాంతి కుమార్,పొట్ల వెంకటి,లింగం నాయక్,గంధం శంకర్,జంజర్ల శ్రీనివాస్,అంకం కుమార్,దూడపాక కుమార్,ఐలవేని అనిల్ కుమార్,దాసరి కోటేశ్,ముత్యాల బాలయ్య,దావా రాజిరెడ్డి,పసుపుల సురేష్,ముదాం సత్తయ్య,నాడెం నర్సయ్యలు పాల్గొన్నారు.



# స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 15 (జనం సాక్షి) :**79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖిల్లా ఫిల్టర్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ జాతీయ జెండావిష్కరణలో జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు పాల్గొని జెండా ఎగరవేసిన తర్వాత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చే 79 సంవత్సరాలు అవుతున్న దేశంలో పేదరికం తగ్గలేదని అనేకమంది నేటికీ అర్ధాకలితో జీవిస్తున్నారని ప్రజలందరినీ కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని ఈ విధానాల వల్ల కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు మాత్రం అనేక సౌకర్యాలను కల్పిస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కట్టబెట్టడం మరొకవైపు పేదరిక నిర్మూలనకు కృషిచేకపోవటంతో వ్యత్యాసాలు పెరుగుతున్నాయని. ఈ వ్యత్యాసాలు తగ్గాలంటే విద్యా ,వైద్యం ,ఉపాధి అందరికీ అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అందుకే ఈ ప్రభుత్వ విధానాలను మార్చాల్సిన అవసరం ఉందని దానికి ప్రజలంతా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు. మరియు రఫిక్, షేక్ ముజీబ్, సయ్యద్ ఇర్ఫాన్, అనీస్, ఇమ్రాన్ ఖాన్, పండరి, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి గ్రామంలో 79వ స్వతంత్ర వేడుకలు



**ముస్తాబాద్ ఆగస్టు 15 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కావేటి పరశురాములు, మాజీ సర్పంచులు కే పద్మ దుర్గాప్రసాద్, అంకని విజయ భాను, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జే నాగరాజు, కే నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సిహెచ్ మల్లేష్, ఎంపిపిఎస్ స్కూల్ హెడ్మాస్టర్ ఎల్లయ్య, అండ్ సుధీర్ కుమార్, నగునూరి దుర్గయ్య, బి.మహేష్, ఎల్లం రంజిత్, దేవదాస్,ఏ ప్రవీణ్, పంచాయతి కార్యదర్శి కారోబార్ పరుశురాములు గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

# వీణవంకలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**వీణవంక ఆగస్టు 15 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలను రంగు రంగు జెండాలతో శోభయ మానంగా తీర్చిదిద్దుకున్నారు. జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు,ప్రజలకు స్వీట్లు పంచారు. స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రజిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆవుల తిరుపతి, సింగల్ విండో కార్యాలయంలో సింగల్ విండో అధ్యక్షుడు మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి,ఎంఈఓ ఆఫీసులో మండల విద్యాధికారి శోభారాణి,జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి,సబ్ పోస్ట్ ఆఫీస్ లో సబ్ పోస్టుమాస్టర్ కుమారస్వామి, వ్యవసాయ అధికారి ఏవో గణేష్,ఆయా పార్టీల మండల అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,బత్తిని నరేష్ గౌడ్,తోపాటు జాతీయ జెండా ఎగరేశారు అనంతరం విద్యార్థులకు బుక్కులు ,పెన్నులు అందించారు.మండల అధికారులు మండల ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## పచ్చని పొలాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కథలాపూర్ ఆగస్టు 15,జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా పిలుపుమేరకు దూలూరు గ్రామంలో రైతులతో కలిసి పచ్చని పొలాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ రైతుల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతులకు సబ్సిడీ రూపంలో ఎరువులను ప్రపంచ దేశాల కన్నా తక్కువ ధరలో అందజేస్తా ఉన్నారు రైతులందరూ భావితరాల కొరకు సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారని అదేవిధంగా స్వాతంత్ర భారతదేశం కొరకు అనేకమంది త్యాగం చేశారని వారి త్యాగాలు స్మరించుకుంటూ ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత రైతులదేనని మన భారతదేశం ఇప్పుడు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో చాలా గణనీయమైన అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేడ్ల రవీందర్ మాజీ సర్పంచ్ దయ లక్ష్మి నరసయ్య బిజెపి నాయకులు మీన్ రెడ్డి జలంధర్ రెడ్డి రాజేష్ రాజు మోహన్ రెడ్డి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు పెన్నులు నోటుబుక్కులు పంపిణీ



**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ,జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు,విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శనరావు,తహసీల్దార్ బషీరో ద్దీన్, సబ్ రిజిస్ట్రార్ బాకం ఓం ప్రకాష్ యాదవ్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య,నాయబ్ తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్, మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్ తదితరులు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేశారు.

## ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందడం అభినందనీయం



**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన జాగిరి సత్యం గౌడ్ విధి నిర్వహణలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకోవడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సుల్తానాబాద్ జిల్లా పరిషత్ ఆశావాహ అభ్యర్థి హర్షం వ్యక్తం చేశారు. జగిత్యాల పటవిశాఖలో పనిచేసే జాగిరి సత్యం గౌడ్ కు శుక్రవారం జిల్లా అటవీశాఖ అధికారి ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## అత్యుత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు పొందిన సుల్తానాబాద్ మండల అధికారులు



**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :** విధి నిర్వహణ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డికి, ఎస్సై వేణుగోపాల్ కు, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ కు ప్రశంస పత్రాలను అందజేశారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై వేణుగోపాల్ కు,రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ప్రశంస పత్రాలను అందజేయగా, తహసిల్దార్ బషీరుద్దీన్ కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రశంసా పత్రాలను అందజేశారు. మండల అధికారులు శంషాపత్రాలను పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏఎస్ఐ ప్రశంస పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :** గత 20 సంవత్సరాలుగా, సుల్తానాబాద్ మార్కెట్ కార్యాలయంలో నీతి నిజాయితీగా పనిచేస్తూ అందరి మన్ననల్ని పొందుతున్న సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి,జూపాక కుమారస్వామికి, సుల్తానాబాద్ పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఎస్ఐ కొమురయ్యకు, 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అత్యుత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందజేశారు. కాగా జూపాక కుమారస్వామికి ప్రశంసా పత్రం అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జూపాక కుమారస్వామి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా మార్కెట్ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందజేసినందుకుగాను, ఎమ్మెల్యే విజయరమణారావుకు, మార్కెటింగ్ జిల్లా



అధికారి ప్రవీణ్ రెడ్డికి, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావుకు, ప్రత్యేక శ్రేణి మార్కెట్ కార్యదర్శి మనోహర్ కు జూపాక కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఏ ఎస్ ఐ కొమురయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## కోర్టుల్లో స్వాతంత్ర్య వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక అదనపు జిల్లా న్యాయ స్థానంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు, మున్సిఫ్ మేజిస్ట్రేట్ కాంప్లెక్స్‌లో జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దుర్వా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్‌కుమార్, బార్ అసోసియేషన్ నాయకులు దేశెట్టి అంజయ్య, ముచ్చుకుర్తి కుమార్, ఎండీ. ఉమర్, ఎరుకల ప్రదీప్‌కుమార్, రాగం శ్రీధర్, రాజ్‌కుమార్, ఏజీపీలు శాంతన్‌కుమార్, రవికుమార్, చెలికల పద్మజ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రామగుండం, జనంసాక్షి:**అంతర్గాం మండలంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను. అధికారులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ప్రధాన కూడళ్ళలో ఘనంగా పతాకవిష్కరణలు చేసారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడిఓ వేణుమాధవ్ లు జెండా ఆవిష్కరణ చేశారు. కాగా తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఆర్ఐ శ్రీమాన్. రమేష్. సిబ్బంది జాడి అంజయ్య లను ఉత్తమ రెవెన్యూ అధికారులుగా గుర్తించి. అయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలు. జ్ఞాపికలను అందజేసి అభినందించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కేవలం కలెక్టరేట్ లోనె కలెక్టర్ చేతుల మీదుగా అందజేసేవారు. కానీ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రశంస పత్రాలు అందజేయటం పట్ల పలువురు అభినందించారు. ఈ వేడుకలలో డీటీ తిరుపతి. సిబ్బంది పాల్గొన్నారు కాగా మండలంలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్. బీఆర్ఎస్. బీజేపీ నాయకులు వేరు వేరుగా పథకవిష్కరణ చేసారు

## మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఎంపీడీవో చిరంజీవి

**రాయికల్ ఆగస్టు 15(జనం సాక్షి):** రాయికల్ మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో చిరంజీవి, చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదిగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ లత, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, మండల ప్రజలకు, అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'కృష్ణవేణి'లో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు




**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఘంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి.. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కృష్ణవేణి విద్యాసంస్థలలో ఏఐ టెక్నాలజీ విజయవంతంగా సాగుతున్నందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. తరగతి వారిగా విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. విద్యార్థులు ఉపన్యాసాలు చేశారు. విద్యార్థులు దేశభక్తి నాయకుల వేషధారణలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో దేశభక్తిని ప్రదర్శించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా సహకార సంఘం పదవి కాలం 6 నెలలు పొడిగింపు



**సదాశివ నగర్ ఆగస్టు 15 (జనం సాక్షి )**రాష్ట్ర ప్రభుత్వం వారు సహకార సంఘముల మరియు జిల్లా సహకార బ్యాంకు పాలకవర్గాల పదవీ కాల పరిమితి 14. 8.25 నాటికి ముగిసింది. మరొకసారి 6 నెలలు పొడిగించినందుకు గాను గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు లిశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికిలి వ్యవసాయ, సహకార శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి, బోధన్ శాసన సభ్యులు శ్రీ సుదర్శన్ రెడ్డి గారికి, ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారికి, శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేశ్ శెట్కారు గారికి శాసన సభ్యులు శ్రీ భూపతి రెడ్డి గారికి, ఎల్లారెడ్డి శాసన సభ్యులు శ్రీ మదన్ మోహన్ రావు గారికి, జుక్కల్ శాసన సభ్యులు శ్రీ లక్ష్మీ కాంత రావు గారికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార సంఘముల అధ్యక్షుల అందరి తరుపున,బ్యాంకు పాలక వర్గ సభ్యుల తరుపున కృతజ్ఞతలు. పద్మాజీ వాడి సహకార సంఘం అధ్యక్షులు తిపిరి శెట్టి గంగాధర్ డైరెక్టర్లు మామిడి సంజీవరెడ్డి ,భీమయ్య రమేష్ రెడ్డి, డిసి సాయిలు ,శ్రీనివాస్ రెడ్డి , ఏనుగు లింగారెడ్డి మొదలైన వారు రాష్ట్ర ప్రభుత్వా పట్ల హర్ష వ్యక్తం చేశారు.

## కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక పురస్కారాలు




మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్వంత ఊరిపై మమకారంతో తన తండ్రిగారైన దివంగత ప్రభుత్వ పాఠశాల ప్రధానాచార్యులు సౌమిత్రి నారాయణచార్యుల జ్ఞాపకార్థంగా హైద్రాబాద్ చిలుకలగూడ కట్టా మైసమ్మ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమలచార్యులుగారు విద్యార్థులను ప్రోత్సహిస్తూ యస్.యస్.సి ఫలితాలలో మొదటి మూడు ర్యాంకర్లకు ప్రోత్సాహక బహుమతి, అభినందన పురస్కారంగా ముగ్గురికి కలిపి పదివేల రూపాయలు నగదు గత ఏడు నుండి అందిస్తున్నారు. ఈ ఏడు మొదటి ర్యాంకర్ వీరవేణి రిషిత(547)కు ఐదు వేలు, రెండవ బహుమతి మైలగాని ప్రత్యూష(546)కు మూడు వేలు, మూడవ బహుమతి మైలగాని మనస్విత(525)కు రెండువేలు అందజేశారు. అలాగే పాఠశాల ప్రధానచార్యులు శ్రీమతి దేవుళ్ళ వనజ 540 కంటే ఎక్కువ సాధించిన విద్యార్థులకు ఐదువేలు నగదు ప్రోత్సాహం ప్రకటించి వీరవేణి రిషిత, మైలగాని ప్రత్యూషలకు సొంతంగా పదివేల నగదు అందచేశారు. మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎన్నికైన ప్రభుత్వ పాఠశాల హిందీ పండిత్ మల్లారపు శంకర్ ను కందువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఈ సంవత్సరం కూడా అధిక మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తెచ్చేలా విద్యార్థులు ఇష్టంతో చదవాలని విద్యార్థులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానాచార్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి గంట వెంకటరమణరెడ్డి, పుర ప్రముఖులు కొలిపాక సారయ్య, దేవ రామస్వామి, బూరుగు శంకరయ్య, వేము కనకయ్య, చొప్పరి రాజయ్య, బూస బాపన్న, మేకల మారుతి, రొడ్డ సంపత్, అనవేణి మొగిళి, తాటి రవీందర్, పింగిలి సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు గుండేటి సత్యనారాయణ, కుంట వేంకటేశం, సత్యవతి, వేణుగోపాల్, ఆకుల శ్రీనివాస్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థుల ఐక్యత ర్యాలీ




మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆపరేషన్ సింధూర్ విజయవంతం కారణంగా విద్యార్థిని విద్యార్థులచే స్థానిక మార్కెట్ రోడ్ నుండి పాఠశాల వరకు రెపరెపలాడే సుమారు 100 జాతీయ పతాకాలు, 10 మీటర్ల పొడవైన జాతీయ పతాకం చే 500 మంది విద్యార్థులచే భారీ ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ మతోన్మాద ఉగ్రవాదులను మట్టి కరిపించి భారత మువ్వెన్నెలా జెండాను రెపరెపలాడించిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా మన దేశం పై దేశభక్తి కలిగి ఉండాలని, దేశం కోసం అవసరమైతే ప్రాణ త్యాగాలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,పాల్గొన్నారు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



**మెట్ పల్లి, ఆగస్టు, 15 (జనం సాక్షి)**79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని దుబ్బవాడలో దేవి సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన కల్వకుంట్ల సుజిత్ రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడానికి దేశం కోసం పోరాడిన విలువల పట్ల నిబద్ధతను చాటుకోవడానికి ప్రతీక అని పెట్టుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,ఇబ్రహీంపట్నం మండల సేవాదళ్ అధ్యక్షులు గూడసొల్లు ముత్యం రెడ్డి,మెట్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ద్యావతి సుదర్శన్,దేవి సేన యూత్ సభ్యులు ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్,ముజ్జు, మల్లేష్ ,శ్రీనాథ్,చింటూ,శ్రీకాంత్, జగదీష్, కల్లెడ గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,సింగరపు అశోక్,తోగిటి నాగరాజు,ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్,పిట్టల వెంకటేష్,ఎట్టెం మల్లేష్, పరశు రామ్,దాస్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్,రాకేష్, సమీర్ సర్కార్ దేవి సేన యూత్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ గౌరవాన్ని చాటేలా ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్వాతంత్ర్యం పోరాటంలో ఎందరో వీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశభక్తిని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలి" అని తెలిపారు. పలువురు విద్యార్థుల ఉపన్యాసాలు ఆలోచింపజేశాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ సంస్కృతుల, జాతీయ నాయకుల వేషధారణలో వచ్చి ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్ షో అందరినీ ఆశ్చర్యచకితులని చేసింది. కార్యక్రమం అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. కన్నుల పండువగా సాగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలితమే మనకు 79వ స్వాతంత్రం



పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) : ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనం ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగాలు మరియు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, రైతులకు, కార్మిక కర్షక వర్గానికి, ప్రభుత్వ ఉద్యోగులకు, పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన తెలంగాణను అభివృద్ధి చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాబోయే కాలంలో ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చొప్పదండి ఆగస్టు15 (జనం సాక్షి):** చొప్పదండి మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నవీన్ కుమార్, పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ ప్రదీప్ ,మార్కెట్ కమిటీ కార్యాల యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ వెలుమ మల్లారెడ్డి నవోదయ విద్యాలయం మంగ తాయారులుజాతీయ జెండా ఎగురవేశారు. పట్టణం లో ఆయా పార్టీ జెండాల వద్ద ఆయా పార్టీ గ్రామ శాఖ, మండల శాఖ అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేయగా, గ్రామపంచాయతీ కార్యాల యాల్లో గ్రామాల ప్రత్యేక అధికారులు జాతీయ జెండా ఎగరవేశారు. పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని నిర్వహించిన వేడుకల్లో చిన్నా రులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## ఊరురా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**నిజాంసాగర్ ఆగస్టు 15 (జనంసాక్షి)**నిజాంసాగర్ మండలంలోని అన్ని గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని శుక్రవారం నాడు తాసిల్ కార్యాలయంలో తాసిల్దార్ బిక్షపతి జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై శివకుమార్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గంగాధర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయిందని ఎందరో మహానుభావుల ఈ స్వాతంత్రం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అయ్యా కార్యాలయాల సిబ్బంది మండల ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా జరుపుకున్న స్వాతంత్ర వేడుకలు

సదాశివ నగర్ ఆగస్టు 15 (జనం సాక్షి) మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు .ఎంపీడీవో ఆఫీస్ , ఎమ్మార్వో ఆఫీస్ ,మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్, పోలీస్ స్టేషన్, సిఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారులు జెండాను ఎగరవేసినారు.

# " మహాత్ముడిని " మరిచారు



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 15,(జనం సాక్షి)** ఆగస్ట్ 15 స్వాత్రంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకొని గ్రామ గ్రామన సంబరాలు చేసుకుం టారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఫ్రీడమ్ ఫైటర్స్ విగ్రహాల ముందు జాతీయ జెండా ఎగ రవేసి మహాత్ములను స్మరించుకుంటారు. కానీ మండలం లోని కోజన్ కొత్తూరు గ్రామంలో బస్టాండ్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహాన్ని పట్టించుకున్న నాదుడే కరువైయ్యారు. గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు ఆవైపు కన్నెత్తి చూడక పోవడంతో జెండ ఆవిష్కరణ కు నిర్మించిన గద్దెలు వెలవెల బోయాయి. గ్రామంలో ర్యాలీగా వచ్చిన విద్యార్థులు మహాత్ముడి విగ్రహం చూసి అవాక్కయారు. " మన్నించవయ్య మహాత్మా " అంటూ వెనుదిరిగారు.

# ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్

## కార్యాలయంలో ఘనంగా జెండా పండుగ



**ఉమ్మడి మేడిపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి )**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని ఉమ్మడిమేడిపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ఘనంగా జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు చింతకింది లక్ష్మిపతి, ప్రధాన కార్యదర్శి మార్గం మహేష్, ఉపాధ్యక్షులు రహీం సహాయ కార్య దర్శి వజలింగం, ప్రచార కార్యదర్శి కుందారపు ప్రభాకర్, కోశాధికారి బొంగోని మల్లేశ్ గౌడ్ కార్యవర్గ సభ్యులు మామిడి ఆంజనేయులు, నిలగిరి ప్రవీణ్ రావు, చిరంజీవి,పాలేపు రమేష్ ఎం. డి. రఫీ, మదం మహేష్, విద్యార్థులు, మండల నాయకులుపాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## మువ్వన్నెలతో మురిసిన ముత్తారం మండలం



**ముత్తారం ఆగస్టు 15( జనంసాక్షి )**/79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం తహ శీల్దార్ కార్యాలయంలో మధుసూ దన్ రెడ్డి, ఎంపీడివో కార్యాల యంలో ఎంపీడివో సురేష్, పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ.గోపతి నరేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ యాదగిరి రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమరేందర్, రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ అధికారి అనూష,మండల పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ కళ్యాణి, ఐకేపీ కార్యాలయంలో ఎపిఎం, మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో సంతోష్ రెడ్డి తోపాటు ముత్తారంలోని 14గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, మండల పరిధిలో ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కళాశాలలో ప్రిన్సిపాల్స్,బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోతిపెద్ది కిషన్ కాంగ్రెస్ పార్టీజెండా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.గ్రామాలలో వివిధ వాడ వాడలల్లో జెండాలు ఎగురవేయటంతో ముత్తారం మండలం మువ్వన్నెల జెండాలతో కళ ను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందని, ఈ స్వతంత్ర ఫలాలను భావి తరాలకు అందించే దిశగా,అందరూ దేశ శ్రేయస్సుకై కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేషన్ చైర్మన్ ను పరామర్శించిన తిరుపతి యాదవ్



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని మల్హార్ రావు మండలంలోని వల్లెంకుంట లో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా శుక్రవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి ఎల్లే శశిరేఖ రామ్మూర్తి, తీగల సమ్మయ్య, బాబురావు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం సబ్బితంలో గ్రామంలో శుక్రవారం ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని రూ 55 లక్షల రూపాయల నిధులతో ఫారెస్ట్ అధికారులు,నాయకులతో కలిసి ప్రారంభించిన తదుపరి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు అలాగే 32 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పలు సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థానలు ప్రారంభోత్సవాలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు .ముందుగా వన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే విజయరమణా రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో మొక్కలు నాటాలని, ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని పనులు సకాలంలో ప్రారంభించి పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు రేవంత్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6కోట్లు నిధులు మంజూరు చేయించానని, రోడ్డు కోసం కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజయరమణ రావును నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డిఫ్ఓ శివయ్య,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సతీష్ కుమార్, కల్వచర్ల సెక్షన్ అధికారి అమీరుద్దీన్, సబ్బితం జోన్ బీట్ అధికారి మాధురి, గ్రామ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బండారి రాంమూర్తి, సందనవేన రాజేందర్, కలబోయిన మహేందర్,ఆడెపు వెంకటేష్, గంట రమేష్, చందా శంకర్, నూనె రమేష్,గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్,గుర్రాల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మక్కాన్ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి:**కాంగ్రెస్ పార్టీ నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్ జన్మదినం సందర్భంగా సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా జన్మదిన కేక్‌కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నాయకులు బొంతల రాజేష్ మాట్లాడుతూ నాయకుడు రాజ్‌ఠాగూర్ పుట్టినరోజు వేడుకలు భాగంగా సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోష కరంగా ఉందన్నారు.అలాగే రామగుండం చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ చేస్తున్న అభి వృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలతో రాష్ట్ర నాయకత్వాన్ని బలపరుస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు ఎన్ఎస్‌యుఐ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.వృద్ధులకు దుప్పట్లు పంపిణీ:రామగుండం రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ జన్మదిన వేడుకలు స్థానిక కోర్టు ముందు ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి.కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో గజమాలతో ఎమ్మెల్యేను సన్మానం చేశారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్‌ఠాగూర్ హాజరయ్యారు.అనంతరం డైనమిక్ నిరుపేద వృద్ధుల ఆశ్రమంలో అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసి శ్రీనివాస్, ఏజీపీ ముష్క రవి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ వరలక్ష్మి, పాతఅశోక్, న్యాయవాదులు బోయిన శ్రీనివాస్, కాదాసి శేఖర్, యాకూబ్, సాగర్, అవినాష్, అనిల్, విజయ్‌రావు తిరుపతన్న తదితరులు కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులకు స్టీల్ గ్లాస్‌లు పంపిణీ: ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పెద్దెల్లి తేజస్వీప్రకాష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తేజస్వీప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రామగుండం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.రాబోయే రోజులలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని, ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మద్దెల రాజేష్, బస్తీ పెద్దమనుషులు కందునూరి రామస్వామి, డీలర్ తిరుపతి, కొల్లూరు లింగయ్య, అట్లా జగ్గయ్య, గడ్డం రామచందర్, ఆర్‌పి సరోజన, రామిల్ల సమేత, రజిత, వ్యాసాల శేఖర్, బస్తి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**ముత్తారం ఆగస్టు 15(జనంసాక్షి)** ముత్తారం మండలం ఖమ్మంపెల్లి గ్రామావాస్తవ్యుడు %బాజూ%-2 డిప్యూటీ సెక్షన్ ఇంజనీర్ వేల్పుల మల్లికార్జున్ తండ్రి సాయిలు దశదినకర్మ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొనిమృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనక్ భవన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) స్థానిక జనక్ భవన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆర్‌జీ-1ఉపాధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు నర్సిహారెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో జనక్‌ప్రసాద్ నాయకత్వంలో గత ప్రభుత్వంలో ప్రైవేటీకరణకు వెళ్లిన తాడిచర్ల బొగ్గు బావిని సింగరేణి సంస్థనే బొగ్గు తీసే విధంగా ఐఎన్‌టీయూసీ చర్యలు తీసుకుందని, అదే కాకుండా ఇంకా నాలుగు కొత్త బొగ్గు బావులు తీసుకువచ్చారాని సింగరేణి పాఠశాలల్లో సెంట్రల్ సిలబస్ తీసుకువచ్చిందని, అతి కొద్దీ రోజుల్లోనే స్వంత ఇంటి కల నీరువేరుతుందన్నారు. 2024-25 సంవత్సరానికి గాను ప్రభుత్వంచే లాబాల వాటాను ప్రకటింప చేసి అతిత్వరలో ఇప్పించే విదంగా కృషి చేస్తున్నామన్నారు. విజిలెన్స్‌లో ఉన్న మారుపేర్ల ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించే విధంగా కృషి చేస్తున్నారని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జులై 31న ఫిట్ ఫర్ సేమ్ జాబ్ అని వెనక్కి పంపిన ఉద్యోగులందరికీ మళ్ళీ మెడికల్ బోర్డు పెట్టి అందరిని అన్ఫిట్ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి దాస్, రీజియన్ జనరల్ సెక్రటరీ బైసన్ శ్రీను, జాయింట్ జనరల్ సెక్రటరీ గద్దం కృష్ణ, దేవులపల్లి రాజేందర్, కేంద్ర కమిటీ నాయకులు తాటి రాజయ్య, మండ రమేష్, జనగామ రాజేశం, బ్రాంచ్ కార్యదర్శులు గుండేటి శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు గాదె సంపత్, పృధ్విరాజ్, అలీం, కొండా శ్రీనివాస్, నారాయణ, సిరిపురం నర్సయ్య, సదానందం, పూసల శ్రీనివాస్, ముదిగిరి మల్లేష్, బైస బాపు, ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11వ డివిజన్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి:**రామగుండం నగరపాలక సంస్థ 11వ డివిజన్‌లో స్వంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్తీవాసుల ఆహ్వాన మేరకు ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పెద్దెల్లి తేజస్వి-ప్రకాష్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పెద్దల్లి తేజస్వి ప్రకాష్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగా మనకు స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా మనమందరం 79వ స్వతంత్ర దినోత్సవ (జెండా ఆవిష్కరించి) వేడుకలు నిర్వహించామన్నారు. డివిజన్ ప్రజల మధ్య ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు స్వీట్స్ పంపిణీ చేశామన్నారు. అలాగే స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ ప్రజలకు, అక్కచెల్లెళ్లకు, అన్నతమ్ముళ్లకు, సీనియర్ సిటిజన్స్, మహిళలకు, యువకులకు, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తేజస్వి-ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మద్దెల రాజేష్, పెద్దమనుషులు కందనూరు రామస్వామి, ఈర్ల ఓదన్న, పుల్లూరి లింగయ్య, అట్ల జగ్గయ్య, శ్రీహరిగౌడ్, ఇల్లటం రాములు, ఆర్పీ సరోజా, రజిత, స్కూల్ టీచర్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం

## ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయికల్ ఆగస్టు 15(జనం సాక్షి ):**కలిసికట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం లభిస్తుందని, దానికి అనుగుణంగా పాత్రికేయులందరూ సమిష్టిగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షులు వాసరి రవి అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులంతా కలిసి సమిష్టిగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ... పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుతో పాటు, వ్యక్తిగత కుటుంబ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట జగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరీ సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య, పటేల్ నరేందర్ రెడ్డి, బొంగొని శ్రీనివాస్, ఏనుగంటి రవి, ఎండి రసూల్, వాసం లింబాద్రి, సింగనీ శ్యాంసుందర్, కళ్లెం శ్రీనివాస్, ఇమ్మడి విజయ్ ,లింబాద్రి గౌడ్, కిరణ్,, గంగాధర్, ప్రవీణ్, రాజేష్, షాకీర్, రషీద్, జితేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే జాతీయ అవార్డుకు ఎన్నికైన ప్రభుత్వ పాఠశాల హిందీ పండిట్ మల్లారపు శంకర్‌కు సన్మానం




**మంథని, (జనంసాక్షి) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వచర్లలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎన్నికైన హిందీ పండిట్ శ్రీ మల్లారపు శంకర్ ను కల్వచర్ల గ్రామ పుర ప్రముఖులు చేనేత కండువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విద్యా బోధన చేస్తూనే భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ గా అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డుకు ఎన్నికైన శంకర్ తమ గ్రామ పాఠశాలలో పనిచేస్తున్నందుకు అభినందిస్తూ, గౌరవంగా సన్మానించినట్లు తెలిపారు. మునుముందు వారి సేవలను గ్రామంలోని విద్యార్థులను, వారి శిక్షణలో మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని ఆశిస్తూ, వారు మరిన్ని అవార్డులతో గౌరవం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య, మాజీ సర్పంచులు బుర్గు శంకర్ గౌడ్, దేవరామస్వామి, మాజీ ఎంపీటీసీ కొట్టి సందీప్, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, నాయకులు చొప్పరి రాజయ్య, బూస బాపన్న, మేకల మారుతి, రొడ్డ సంపత్, అనవేని మొగిలి, తాటి రవీందర్ గౌడ్, పింగిలి సుధాకర్, పాఠశాల ప్రధానాచార్యులు దేవల్ల వనజ, చంద్రశేఖర్ రెడ్డి, తోటి ఉపాధ్యాయులు గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం, సత్యవతి, వేణుగోపాల్, దేవేందర్, ఆకుల శ్రీనివాస్, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మల్లాపూర్ ఆగస్టు 15( జనం సాక్షి)** మండలంలోని సహకారం గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలుజడ్పీహెచ్ఎస్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు జెండా ఆవిష్కరించి విద్యార్థులచే, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి . ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీహరి మాట్లాడుతూ1947వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన మన దేశం ఈ బానిసత్వం నుండి విముక్తిని పొందింది. అప్పటి నుంచి ఆగస్టు 15వ తేదీన మనము స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాము. మనము ఈ రోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ప్రతిఫలం. అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలి. అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలి. వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో.. ఆ కలలను మనమందరం సాకారం చేయాలి. అందుకొరకు చదువులలో ఖ్యాతిని గాంచి ప్రపంచవ్యాప్తంగా మన దేశ కీర్తిప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన బాధ్యత అని అన్నారు. అలాగే గత పది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ఉత్తీర్ణత అధిక మార్కులు పొందిన విద్యార్థినీలకు మాత్రమే గండ్ర చంద్రశేఖర రావు భూలక్ష్మి జ్ఞాపకార్థంగా పదవ తరగతిలో అధిక శాతం మార్కులు సాధించిన బాలికలు మాత్రమే ప్రతి సంవత్సరం పదివేల బహుమతులను అందించిన ప్రొఫెసర్ చంద్రకాంత్ -సౌజన్య లు పంపించగా మొదటి బహుమతి . మైదం సుస్మిత 5000,2. గూడ వైష్ణవి 3000,3. బొండ్ల శ్రీవల్లి 2000 బహుమతులను గండ్ర గజసింహా రావు మమత లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, వీడిసి సభ్యులు ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సదాశివ నగర్ ఆగస్టు 15 (జనం సాక్షి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ ) నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి స్వాతంత్ర్య సమరయోధుల యొక్క చిత్రపటాలకు పూలమాలలు వేసి సత్కరించారు. తదనంతరం వారు దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన కృషి ని గూర్చి కొనియాడారు. మరియు విద్యార్థులు దేశభక్తి ని వ్యక్తం చేసే నృత్యాలతో, ఉపన్యాసాలతో, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ మీనా, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు విజయవంతం చేశారు.



# ఘనంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా జన్మదిన వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం జూలపల్లి ఆదర్శ నగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సోషల్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, వివిధ స్వచ్ఛంద సంస్థ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు, కళాకారులునాయకులు , వివిధ స్వచ్ఛంద సంస్థ నాయకులు పాల్గొని సాన రామ కృష్ణ రెడ్డి బర్త్ డే సందర్భంగా కేక్ లు కట్ చేయించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సానా తన జన్మదిన సందర్భంగా అన్నదానం నిర్వహిం చారు. లైన్స్ ఎల్సిఎఫ్ కోఆర్డినేటర్ బంక రామస్వామి, ఆర్సి రాజేందర్, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్ ఆగస్టు 15( జనం సాక్షి)** 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని తాసిల్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ గౌడ్ మండల అభివృద్ధి అధికారి శశికుమార్ రెడ్డి ఎంపీ ఓ జగదీశ్వర్ గౌడ్ ఆఫీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జనహృదయ నేత ప్రణవ్ జన్మదిన వేడుకలు







- నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు
- పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన ప్రణవ్
- సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు
- మండల,పట్టణ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు
- నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు

**హుజురాబాద్, ఆగస్టు 15 (జనం సాక్షి) :**
ప్రజా సంక్షేమం ఆకాంక్షించి రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలో,ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కేజీబులిటి ఉన్న లీడర్ గా ఎదిగిన నాయకుల్లో ప్రణవ్ ఒకరు. శుక్రవారం ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అర్ధరాత్రి నుండే పుట్టిన రోజు వేడుకలు అభిమానులు, కార్యకర్తల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య కోసం కృషి చేసిన వారిని స్మరించుకోవాలని,వారి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు.దేశ స్వాతంత్ర్యం రోజు తన పుట్టిన రోజు కావడం సంతోషంగా ఉందని,కార్యకర్తలు అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు.

**రక్తదాన శిబిరాలు ఏర్పాటు**
జన్మదిన సందర్భంగా హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాల్లో మండల,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు.

**దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..**
హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఆయన జన్మదిన సందర్భంగా తన స్వగ్రామం సింగపూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హుజూరాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానంలో,అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయంలో,జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఉచిత అన్నదాన కార్యక్రమాలు**
ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.నియోజకవర్గవ్యాప్తంగా పలు కూడలిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



## త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన పిల్లల తల్లిదండ్రులకు నగదు ప్రోత్సాహం

**సదాశివ నగర్ ఆగస్టు 15 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇదే పాఠశాలలో చదివి బాసర త్రిబుల్ ఐటీ లో టి. శ్రీకాంక్ష్, కె. కిరణ్ సాధించారు. స్వతంత్ర దినోత్సవ%శీ% సందర్భంగా వారి తల్లిదండ్రులను అభినందించారు. సొసైటీ చైర్మన్ కే. ప్రభాకర్ రావు, విజయ డైరీ చైర్మన్ దొడ్లే నరేందర్ రావు, ఆకిటి ప్రభాకర్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్ నవీన్ లు త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నగదును అందజేశారు. కెవికె గ్రూప్ కె.విజయ్ స్పోర్ట్స్ యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సదాశివ నగర్ ఆగస్టు 15 ( జనం సాక్షి)**
మండలంలోని ప్రతి గ్రామంలో జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ ,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆకుల సత్యనారాయణ, పి ఆర్ కార్యాలయంలో డి ఈ బాల్ లింగం, ఐకెపి కార్యాలయంలో అధ్యక్షురాలు సిఐ కార్యాలయంలో సంతోష్ కుమార్ ,సదాశివ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై పుష్ప రాజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్ ఆదర్శ పాఠశాలలో రాజిరెడ్డి ప్రతి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు గ్రామాల్లో వివిధ సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి

- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఇందూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 15 (జనం సాక్షి) :**
ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేవిధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్.నిరంజన్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, మత్స్య శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను, వివిధ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని స్నేహా సొసైటీ రూరల్ రికన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన దివ్యాంగులైన చిన్నారులు దేశభక్తి గేయాలపై ప్రదర్శించిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, పంద్రాగస్టు వేడుక శోభను మరింతగా పెంపొందింపజేసింది. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి అయిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఫలాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలితాలు..!

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలో సింగరేణి కోలమైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్, ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ.. నేడు మనమంతా అనుభవిస్తోన్న స్వాతంత్ర్య ఫలాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలితాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు ఈ సందర్భంగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించామని తెలిపారు. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. కుల




గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశామని అన్నారు. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించామని వెల్లడించారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టామని శ్రీను బాబు అన్నారు. పేదలకు అందుబాటు ధరల్లో నిత్యవసరాలు అందించే ఉద్దేశంతో రేషన్ షాపుల ద్వారా 'సన్న బియ్యం' పంపిణీని ప్రారంభించామని, ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక అయిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నేడు గ్రామాల్లో పేదల ఆత్మగౌరవ ప్రతీకలుగా కనిపిస్తున్నాయి. నియోజకవర్గ ప్రజలే మా కుటుంబ సభ్యులని వారికి సేవ చేయడానికి దుద్దిళ్ళ కుటుంబం అండగా ఉంటుందన్నారు.



## 'ఖని'లో జాతీయ జెండా ఆవిష్కరించిన వ్యాళ్ల హరీష్‌రెడ్డి..

### -కేసీఆర్ ఆలోచనా..పోరాట త్యాగాలతోనే తెలంగాణ..

గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక చౌరస్తాలో రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రామగుండం మాజి ఆప్షన్ నెంబర్ తస్లీమ్‌భాను, జాహిద్‌పాషా, పోలాడి శ్రీనివాసరావు, నడిపెల్లి సాయికుమార్, అనుముల కళావతి, పర్స స్వాతి, కొండ సురేష్, బూరుగు వంశీకృష్ణ, ఉస్మాన్, మోబిన్, పోయిల రవి, ఉదయ్, కదార్ల శ్రీధర్, రోడ్డ సంపత్, గుంపుల లక్ష్మి, అల్లి గణేష్, షరీఫ్, వాసాల రమేష్, శ్యామ్, యుగంధర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు..

గోదావరిఖని, జనంసాక్షి:
ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణ ప్రాజెక్టులో 79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఉత్సాహంతో దేశభక్తి స్ఫూర్తితో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్..ప్రాజెక్ట్ హెడ్ (ఆర్ఈడీ) చందన్‌కుమార్ సమంత జాతీయ జెండాను ఎగురవేశారు. సాంస్కృతిక బృందాలు ప్రదర్శించిన ఉత్సవకవాతును పరిశీలించారు. ఈ సందర్భంగా, రామగుండం చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) ఎకె త్రిపాఠి మేడే పార్క్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ జనరల్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) ముకుల్‌రాయ్, జనరల్ మేనేజర్ అండ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్) బినోయ్ జోస్ కూడా జాతీయ జెండాను ఎగురవేసి ఉద్యోగులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఈడీ సమంత తన ప్రసంగంలో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు.. అమరవీరులకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. కార్యాచరణ శ్రేష్ఠత, పర్యావరణ నిర్వహణ, సామాజిక అభివృద్ధి, ఎన్టీపీసీ చొరవలు, సమాజ సంక్షేమం,భద్రత ద్వారా దేశ నిర్మాణంలో ఎన్టీపీసీ పాత్రను కూడా ఆయన నొక్కి చెప్పారు. పరిపాలనా అధికారులు, పోలీసు పరిపాలన, స్థానిక సర్పంచ్ ఇతర సమాజ ప్రతినిధులు సహా అన్ని వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో బాల్ భవన్ పిల్లలు, కేంద్రీయ విద్యాలయం, శ్రీచైతన్య, సెయింట్ క్లెయిర్, జెడ్‌పి మరియు సచ్‌దేవా పాఠశాలల విద్యార్థులు దేశభక్తి ఇతివృత్తాలతో ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ వేడుకలో బాల భవన్ పిల్లలు, కేంద్రీయ విద్యాలయం,





శ్రీచైతన్య, సెయింట్ క్లెయిర్, జెడ్‌పి, సచ్‌దేవా పాఠశాలల విద్యార్థులు దేశభక్తి ఇతివృత్తాలతో ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెరిటోరియస్ అవార్డు, హెల్త్ ఛాంపియన్ అవార్డు, ఎన్టీపీసీ స్కూల్ సిబ్బంది అందించే ప్రేరణాత్మక జ్ఞాపికలు, ఉత్తమ సిబ్బందికి గుర్తింపు వంటి అవార్డులు కూడా ప్రదానం చేశారు. ఎన్టీపీసీ బాలికలకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, సీనియర్ అధికారులు,ఉద్యోగులు,రాఖీ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు, సీనియర్ అధికారులు, లేడీస్ క్లబ్ సభ్యులు,సంక్షేమ సంఘాల ప్రతినిధులు,వివిధ సంఘాలు, సంఘాల సభ్యులు, ఎన్టీపీసీ సిబ్బంది, కుటుంబ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. దేశభక్తి గీతాల ప్రతిధ్వనులు, త్రివర్ణ పతాక నేపథ్య వాతావరణం,ప్రతిముఖంలో ఉత్సాహం ఈ సందర్భాన్ని నిజంగా మరపురానివిగా చేశాయి. ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణలో జరిగిన వేడుక కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, దేశభక్తి, ఐక్యత విజయాల పండుగ.



## ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**రుద్రంగి ఆగస్టు 15 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.మొదటగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ర్యాలీ రాగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్, తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పలత, గ్రామపంచాయతీ కార్యాలయం లో కార్యదర్శి రాందాస్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ చెలకల తిరుపతి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ ఆకుల గంగారం, రుద్రంగి ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు సంధ్యాడపు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బిజెపి కార్యాలయంలో అధ్యక్షుడు కర్ణ వత్తుల వేణు, కేరళ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లతికా మేడం, నారాయణ స్కూల్లో కరస్పాండెంట్ అంబటి శ్రీనివాస్ , కృష్ణవేణి స్కూల్లో ప్రధానోపాధ్యాయులు హరినాథ్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎస్సీ బాలుర హాస్టల్లో వార్డెన్ రవీందర్, జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, అనంతరం70 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, డైరెక్టర్ అల్లూరి సంతోష్ రెడ్డి, నాయకులు గంగం మహేష్, ఎర్ర గంగా నరసయ్య, పీసరి భూమయ్య, ప్రబలత, మనోహర్, మంచె రాజేశం, గండి అశోక్, కంటే రెడ్డి, మంచె రాజేశం, గండి నారాయణ, ఎర్రం రాయలింగం, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, దెయ్యాల శ్రీనివాస్, అక్కినపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ వెంకటేశం, కేసిరెడ్డి నర్సిరెడ్డి, దెయ్యాల నారాయణ, తర్రె లింగం, గుగ్గిళ్ళ వెంకటేష్, పల్లి గంగాధర్, దుబ్బాక గంగాధర్, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు చోట్ల.. అవమానం పాలైన జాతీయ జెండా







-జెండా ఎగురవేసేందుకు తడబడిన తహసీల్దార్
-తలకిందులుగా ఎగురేసిన అంగన్వాడీ టీచర్
-ఫోటోలు తీస్తున్న జర్నలిస్టులపై నోరు పారేసుకున్న ఎంపీడీఓ

**నసురుల్లాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 15 (జనం సాక్షి)** :కామారెడ్డి జిల్లాలోని నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాలలో రెండు చోట్ల జాతీయ జెండా అవమానం పాలైంది. కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని తాహసిల్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ సువర్ణ జాతీయ జెండా ఎగురవేస్తుండగా తడబడ్డారు. జాతీయ జెండా ఎగురవేస్తున్న సమయంలో ఆమె జెండాను పైకి లాగి ఎగురవేసేందుకు ప్రయత్నం చేయగా జాతీయ జెండాకు కట్టిన ముడి గట్టిగా ఉండడంతో దాన్ని మళ్ళీ కిందికి దించి పైకి లాగుతున్న క్రమంలో అది మధ్యలోనే ఆవిష్కరణ అయ్యింది. దీంతో అందరూ జాతీయ జెండాకు జరిగిన అవమానంపై ముక్కున వేలేసుకున్నారు. ఇంతలో ఫోటోలు తీసేందుకు ప్రయత్నించిన జర్నలిస్ట్ లపై ఎంపీడీఓ రవీశ్వర్ గౌడ్ "ఏయ్ ఏం ఫోటోలు తీస్తున్నారు" అంటూ దురుసుగా వ్యవహారించడం తీవ్ర దుమరం లేపింది. దీంతో జర్నలిస్ట్ లు వెంటనే కార్యక్రమాన్ని బహిష్కరించి వెళ్ళిపోయారు.

**బీర్కూర్ మండలంలోని అన్నారంలో..**

జిల్లాలోని అన్నారం గ్రామంలో సైతం జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో తప్పిదం జరిగింది. గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం ఆవరణలో అంగన్వాడీ టీచర్ పుష్ప జాతీయ జెండాను ఏకంగా తలకిందులుగా ఎగురవేయడం బాధాకరం. ఏది ఏమైనా జాతీయ జెండాను ఇలా ప్రతీ ఏటా ఎక్కడో ఒకచోట అవమాన పరుస్తూనే ఉండడం అవివేకం.

## పెద్ద కొడప్గల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

### వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు... జాతీయ జెండాను కిందకు దించిన తహసీల్దార్






**పెద్ద కొడప్గల్ ఆగస్టు 15 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలలో, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ఐకేపీ, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాలలో, మహాత్మా గాంధీ చౌరస్తా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, బస్టాండ్, ప్రెస్ క్లబ్, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, వివిధ సంఘాల, పార్టీల అధ్యక్షులు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు. స్వాతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను వివరించారు. వివిధ వేషధారణలో చిన్నారులు అలరించారు. తహాసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు ఎగరవేయాల్సిన జాతీయ జెండాను ఆలస్యంగా ఎగరవేశారు. తహాసిల్దార్ దశరథ్ జాతీయ జెండాను ఎగురవేసి కిందకు దించారు. వెంటనే తేరుకుని మళ్ళీ ఎగరవేశారు. జాతీయ జెండాను ఎగరవేసి కిందకు దించడంతో పలువురు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ దశరథ్, ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శంకరపట్నంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శంకరపట్నం ఆగస్టు 15 (జనంసాక్షి):**
శంకరపట్నం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కే.సురేఖ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతం ఆలపించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఈ వెంకటేష్ జెండా ఎగరవేశారు. అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగరసేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి లో అధిక మార్కులుసాధించిన బాలికలకు నగదు అందజేత



**మల్లాపూర్, ఆగస్టు 15 (జనంసాక్షి)**
మండలంలోని సాతారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలతో స్వాతంత్ర్యనిదినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా 10 వ తరగతి లో ఫస్ట్ మైదం సుస్మిత 5000, సెకండ్,గూడ వైష్ణవి 3000, థర్డ్ వచ్చినబొండ్ల శ్రీవల్లి 2000 వచ్చిన ఆడపిల్లలకు గండ్ర డాక్టర్ గండ్ర స్మిత వారి తాత గండ్ర చంద్రశేఖర్రావు -నాయనమ్మ భూలక్ష్మి ల జ్ఞాపకార్ధము పదివేలనగదు బహుమతులను గండ్ర గజసింహారావు మమత మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీహరి తాజా మాజీ సర్పంచ్ బోర్డు సుమలత రాజేష్, మాజీ ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్ మరియు వీడీసీ సభ్యులు అందజేశారు.

## కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ లో "కొత్త" కళ..!

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల జెండా గద్దపై జాతీయ జెండాను ఎగురవేశారు. కొత్త, పాత, సీనియర్, జూనియర్ అని తేడా లేకుండా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్ అందర్నీ కలుపుకుపోతూ తన మార్క్ చూపిస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నారు. ఈ పరిణామాల పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద, మంథని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మరియు మంథని పట్టణములో టాటా ఏసీ ఆటో యూనియన్ ఆద్వర్యంలో, ఫ్రెండ్స్ క్లబ్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన స్వాతంత్ర్య సంగ్రామ వీరులను స్మరించుకుంటూ, దేశ భక్తి భావనతో ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీను బాబు చేతుల మీదుగా విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగురవేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, శ్రీ విఘ్నేశ్వర ఆటో యూనియన్, సెంటినరి కాలనీ టౌన్ కాంగ్రెస్ పార్టీ సహకారంతో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గ్రామ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. మన స్వాతంత్ర్యం అనేకమంది మహనీయుల రక్తం, చెమట, కన్నీటి ఫలితం.. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం, దేశ అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.